## సైన్స్ ఫెయిర్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

-బహుమతులు అందుకున్న విద్యార్థులు

**నాగల్‌గిద్ద, జనవరి 23, ప్రభాతవార్త:** టిటిడబ్లుఆర్ఈఐఎస్ మనూర్ పాఠశాలలో మంగళవారం జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్య సైంటిఫిక్ రంగోలి, సైన్స్ ఫేయిర్ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ముగ్గుల రూపంలో తాము నేర్చుకుంటున్న సైన్స్, గణితం అంశాలను ప్రదర్శించారు. ముగ్గుల రూపంలో ప్రదర్శించడం మూలంగా వాటిని కలకాలం గుర్తించుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెరుగుతుందని, ఒత్తిడి లేకుండా రివిజన్ చేసుకునేందుకు అప్రయత్నంగానే జరిగిపోతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వాహణతో విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానం పెరుగుతుందని జన్య ఫౌండేషన్ బాధ్యుల వివరించారు. కార్యక్రమం నిర్వహణ పట్ల ప్రధానోపాధ్యాయులు ఫౌండేషన్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోధనా సిబ్బంది, జన్య ఫౌండేషన్ సభ్యులు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## తమ్ముడు ప్రేమ పెళ్లి.. గంటల వ్యవధిలో అన్న హత్య

**మెదక్ అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త:** తమ్ముడు ప్రేమ పెళ్లి చేసుకున్న గంటల వ్యవధిలో అన్న దారుణ హత్యకు గురైన ఘటన మెదక్ పట్టణంలోని నవాబ్‌పేటలో సోమవారం రాత్రి జరిగింది. నవాబ్‌పేటకు చెందిన పోతరాజ్ నగేష్(25) సోదరులు ఉదయ్ పాల్ అదే కాలనీకి చెందిన భవానీని ప్రేమించాడు. ఇద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందినా ఇంట్లో వాళ్ల పెళ్లికి అంగీకరించలేదు. దీంతో భవాని, ఉదయ్‌పాల్ ఆదివారం ఇంటి నుంచి వెళ్లిపోయి హైదరాబాద్‌లో పెళ్లి చేసుకున్నారు. యువతి సోదరుడు అంజిత్‌కు పెళ్లి ఇష్టం లేదు. దీంతో ఆగ్రహించిన అంజీత్ సాయంత్రం ఉదయ్‌పాల్ ఇంటికి వెళ్లి ఘర్షణపడ్డాడు. ఇంటి వద్ద నగేష్ ఉండటంతో అతనిపై కత్తితో దాడి చేసినట్లు స్థానికులు చెప్పారు. అడ్డుకోబోయిన వారికీ కత్తి గాయాలయ్యాయి. దాడిలో తీవ్రంగా గాయపడిన నగేష్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. నగేష్ హత్యకు తమ్ముడి ప్రేమ పెళ్లియే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి విచారణ జరుపుతున్నట్లు మెదక్ పట్టణ పోలీసులు తెలిపారు.



మాట్లాడుతున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

## ఆరు నెలల్లో ఫంక్షన్‌హాలు పనులు పూర్తి

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**జోగిపేట, జనవరి 23, ప్రభాతవార్త:** ఆరు నెలల్లోగా ఫంక్షన్‌హాలులో అవసరమైన పనులన్నీ పూర్తయ్యేలా చూస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ జోగిపేట సోమవంశ క్షత్రియ సమాజ్ వారికి హామీ ఇచ్చారు. మంగళవారం జోగిపేటలోని శ్రీసోమవంశ క్షత్రియసమాజ్ ఫంక్షన్ హాలు వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. దీనికి శంఖుస్థాపన తానే చేశానని, ఇక పనులు పూర్తికూడా తానే చేయిస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫంక్షన్‌హాలులో భోజనశాల, ఫ్లోరింగ్, సీలింగ్, స్టోర్‌రూం, సిసి రోడ్డు పనులు కావాలని అడిగారని ఆయన తెలిపారు. ఈ పనులన్నీ త్వరలో పూర్తయ్యేలా చూస్తానని తెలిపారు. ముఖ్యంగా అందరి ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి వచ్చామని, అనుకున్నవన్నీ చేసుకుంటూ ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అంతేకాకుండా పట్టణానికి చెందిన కౌన్సిలర్లను వారు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, కౌన్సిలర్లు రంగ సురేష్ గుప్త, పడిగె సుమిత్ర, కోరబోయిన నాని, చిట్టిబాబు, సురెందర్‌గౌడ్, డాకూరి శంకర్, హరిక్రిష్ణగౌడ్, కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల పవీన్‌కుమార్, డాకూరి వెంకటేశం, సోమవంశ క్షత్రియ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

### గుమాస్తా సంఘం ఆధ్వర్యంలో సన్మానం

జోగిపేట పట్టణంలో గుమాస్త సంఘం ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహను ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ సంఘం భవన నిర్మాణానికి సహకరించాలని మంత్రిని కోరారు. కాగా, అందుకు తనవంతు సంపూర్ణ సహకారాలుంటాయని భరోసా ఇచ్చారు.

## టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన న్యాయమూర్తి



టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభాకర్‌రావు

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 23, ప్రభాతవార్త:** సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం టేబుల్ డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వి మహేశ్, ఎన్ క్రిష్ణ, డి రాంరెడ్డి, వి రాంరెడ్డి, బి శ్రీనివాస్, పి మానిక్‌రెడ్డి, బి దయాకర్‌రెడ్డి, జుల్ఫాకర్, ఎం నాగరాజు, అరుణకుమారి, ఎం సతీష్, కె రాములు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోతున్నాం-న్యాయం చేయండి

-కోదండరాంకు రైతుల వినతి



కోదండరాంకు వినతిపత్రం అందజేస్తున్న శివంపేట్ రైతులు

**చౌటకూరు, జనవరి 23, ప్రభాతవార్త:** మండలంమీదుగా వెళుతున్న రిజినల్ రింగ్ రోడ్డుకు గత ప్రభుత్వం అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా రోడ్డు అలైన్‌మెంట్ మార్చడంతో తమ వ్యవసాయ భూములు కోల్పోతున్నామని, ఫలితంగా తమ ఉపాధి అగమ్యగోచరంగా మరుతుందని మండలంలోని శివంపేట గ్రామ రైతులు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదందరాంకు వివరించారు. మంగళవారం హైద్రాబాద్‌లో రైతులు కోదండరాంను కలుసుకుని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఆర్‌ఆర్ భూ నిర్వాసితులు(రైతులు) ఆంజనేయులు, ప్రతాప్‌రెడ్డి, అనంతయ్య, మల్లయ్య, రమేష్, అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పటి అధికార పార్టీ నాయకులు తమ స్వలాభం కొరకు చేసిన పొరపాట్లను సరిదిద్ది తమకు న్యాయం చేయాలని రైతులు వినతిచేశారు. కార్యక్రమంలో టిజెఎస్ జిల్లా అధ్యక్షులు తుల్జారెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాయిలు, శ్రీధర్, మహేంద్ర, ప్రభాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

**సీఎం ను కలిసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు**

**పటాన్‌చెరు, జనవరి 23, ప్రభాతవార్త:**

పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర రాజదాని హైదరబాద్‌లో సహచర శాసనసభ్యులు సునితా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాణిక్‌రావులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

# ఎస్సీ, ఎస్టీల గౌరవానికి భంగం కలిగించొద్దు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త:**

ఎస్సీ, ఎస్టీల గౌరవానికి భంగం కలిగించొద్దని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధ్యక్షతన మెదక్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అట్రాసిటీ చట్టంకు సంబంధించిన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, యాదవరెడ్డిలతో కలిసి కలెక్టర్ రాజర్షిషా హాజరయ్యారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు ప్రవేశపెట్టిన నివేదికలను ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పరిశీలించారు. కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులైన దళితుల పట్ల పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు సున్నితంగా వ్యవహరించాలని, వారికి వ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించేలా అధికారుల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ఈ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ కేసులలో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

బాధితులకు అందవలసిన ఆర్థిక పరిహారం సకాలంలో అందించి వారికి స్వాంతన కలిగించేలా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్లకు ఇతర సాధారణ కేసులలో వెళ్తున్న ప్రజట పట్ల పోలీసు అధికారులు సున్నితంగా, సామరస్యంగా మెదిలేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో జిల్లా ఎస్పీని ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అందరూ ఒకటే అని, ఎలాంటి వివక్ష లేకుండా సమాజంలో కలిసి మెలిసి జీవించాలన్నారు. సమావేశం అనంతరం వారి వెంట వచ్చిన పలువురు సర్పంచుల సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, విజిలెన్స్ కమిటీ సభ్యులు తదితర అధికారులు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

## మాతృ మరణాలు జరగకుండా చర్యలు చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలో ఎలాంటి మాతృ మరణాలు సంభవించకుండా నివారణ చర్యలు చేపట్టాలని వైద్యులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాలో గత సంవత్సర కాలంలో జరిగిన నాలుగు మాతృ మరణాలపై అమె జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మాతృ మరణాలు సంభవించినప్పుడు విధుల్లో ఉన్న డాక్టర్లు విధిగా సమీక్షా సమావేశాలకు హాజరుకావాలన్నారు. జిల్లా జనరల్ అసుపత్రి సిద్దిపేట, జిల్లా అసుపత్రి గజ్వేల్ అసుపత్రులలో రేడియాలజిస్ట్ అందుబాటులో ఉండి 24 గంటలు స్కానింగ్ సౌకర్యం అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఇక నుంచి ఏవైనా పొరపాట్లు జరిగితే తగిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారి కాశీనాథ్, పిఓఎంహెచ్ఎన్ రజిని, గైనకాలజిస్ట్ అరుణరేఖ, త్రివేణి, డాక్టర్ శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ సమస్యలు సృష్టించకండి

**పటాన్‌చెరు, జనవరి 23, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం సహజమని, ఈ నేపథ్యంలో రాజ్యాంగబద్ధంగా కల్పించిన ప్రోటోకాల్ హక్కును సైతం ఉల్లంఘిస్తూ ఎలాంటి రాజ్యాంగ పదవులు లేని అధికార పార్టీ నాయకులు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, దీనివల్ల రాజకీయ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నాయని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ఇంటలిజెన్స్ ఛీఫ్ శివధర్ రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను ఆయన డిజిపి దృష్టికి తిసుకెళ్లారు. అధికారిక కార్యక్రమాల పర్యటనలో పోలీస్ ఎస్కార్ట్‌ను తొలగించడం, అధికార పార్టీ పోటిచేసి ఓడిపోయిన అభ్యర్థి, ప్రభుత్వ అధికారిక సమావేశాల్లో ప్రోటాకాల్‌కు విరుద్ధంగా పాల్గొనడం, తదితర చర్యల మూలంగా నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని ఆయన ఫిర్యాదు చేశారు. వెంటనే పై అంశాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే జీఎంఆర్‌తో పాటు, నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.



ఇంటలిజెన్స్ ఛీఫ్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



బాధితునికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

## పేదలను ఆదుకోవడమే ఆర్యవైశ్య మహాసభ లక్ష్యం

**రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు గంప శ్రీనివాస్, రత్నకర్**

**సిద్దిపేట అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:** జిల్లాలో పేద అర్యవైశ్యులకు సహకారం అందించడంతో పాటు వైశ్య యెతరులకు సైతం వివిధ రకాల సేవలు జిల్లా అర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్ అన్నారు. సిద్దిపేట పట్టణానికి చెందిన పేద గట్టు బుచ్చయ్య రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ చేస్తున్న తరుణంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం వైశ్య నాయకుల సహకారంతో బాధితునికి రూ.56 వేల అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే జీవితంలో నిజమైనా తృప్తి లభిస్తుందన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్వర్యంలో భవిష్యత్‌లో పేదలకు మరిన్ని సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్‌కుమార్, కోశాదికారి అత్తెల్లి లక్ష్మయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి తణుకు ఆంజనేయులు, మహిళా విభాగం అధ్యక్షురాలు మాడిశెట్టి హేమలత, నాయకులు పురుషోత్తం, గంగిశెట్టి శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, మార్యాల వాణి, చింత రాజేంద్రప్రసాద్, మార్యాల వీరేశం, చకిలం రవి, అర్వపల్లి హరికిరణ్, చందా వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఘనంగా శంభులింగేశ్వర బ్రహోత్సవాల ఏర్పాట్లు

**కొండపాక, జనవరి 23, ప్రభాతవార్త :** స్వయంభూ శంభులింగేశ్వర స్వామి వార్షిక బ్రహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పాలక మండలి సభ్యుల వార్షిక బ్రహోత్సవాల కరపత్రాన్ని ఆలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుద్దెడ చరిత్రక శైవ క్షేత్రం ఉత్సవాలను ప్రతి ఏట నిర్వహించినట్లుగానే ఈ యేడాది ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 5,6,7 తేదిల్లో బ్రహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 7వతేదీన శివపార్వతుల కళ్యాణం అనంతరం అన్నదానం ఉంటుందని తెలిపారు. భక్తులు బ్రహోత్సవాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావలని పాలక మండలి సభ్యులు కోరారు. కార్యక్రమంలో కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, సభ్యులు నర్రా రాఘవరెడ్డి, నూనె కుమార్, మంచాల కృష్ణమూర్తి, గోనె శ్రీనివాస్, అమిరిశెట్టి వెంకటేశం, వెంకట రమణ, దేశాయిరెడ్డి, పంజా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



బ్రహోత్సవాల కరపత్రాన్ని అవిష్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు

# స్వచ్ఛభారత్‌కు ప్రతిరూపం పారిశుధ్య కార్మికులు

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్**

**సిద్దిపేట రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :**

స్వచ్ఛభారత్‌కు ప్రతిరూపమైన పారిశుధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి స్వచ్ఛభారత్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంగళవారం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, జిల్లా ఇన్‌చార్జి డప్పు శివరాజ్ మాదిగ అధ్వర్యంలోనిర్వహించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నోఏళ్లుగా గ్రామాల్లో, పట్టణాల్లో దళితులు పారిశుధ్య కార్మికులుగా, మాన్యువల్ స్కావెంజర్లుగా, డ్రైనేజీలను శుభ్రం చేసే, చెత్తను సేకరించే, రోడ్లు ఊడ్చేవారుగా పనిచేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛ భారత్ ప్రతిరూపమైన పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్‌చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. గాంధీజీ కలలుకన్న స్వచ్ఛ భారత్‌కు అసలురూపం పారిశుధ్య కార్మికులేనని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులను ప్రధాని మోడీ సన్మానిస్తాడు కార్మికుల శ్రమపై గొప్పలు చెబుతాడు తప్ప ఉద్యోగభద్రత మాత్రం కల్పించడం లేదన్నారు. పారిశుధ్య కార్మికుల బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రముఖులను పెట్టడం సరికాదని బ్రాండ్ అంబాసిడర్లు పారిశుధ్య కార్మికులనే పెట్టాలన్నారు. ప్రతి ఏటా కార్మికులు ఆరోగ్య భద్రత లేక తమ నిండు ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు. పారిశుధ్య కార్మికులను క్రమబద్దీకరణ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఫిబ్రవరి 29న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో నిర్వహించ తలపెట్టిన పోరుగర్జన కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పెద్దఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశపాక రాజేందర్, జిల్లాఅధ్యక్షులు రాజేందర్, నాయకులు పొన్నాల కుమార్, గడ్డం వెంకటేష్, రాజేందర్, కృష్ణ, కట్కూరి పరుశరాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ



రిపబ్లిక్ డే ఉత్సవాల కోసం మైదానాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## పకడ్బంధీగా రిపబ్లిక్ డే ఏర్పాట్లను చేయాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

75వ రిపబ్లిక్ డే జనవరి 26 సందర్భంగా జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ డా. అనురాధతో కలిసి మంగళవారం పరిశీలించారు. పోలీసు పెరేడ్, జాతీయ జెండా అవిష్కరణ, ప్రోటోకాల్, కల్చరల్ ప్రోగ్రామ్స్ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు, సలహాలు చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా మైదానంలో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. అయన వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు, ఎఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, అర్డీఓ రమేష్‌బాబు, ఏసీపీ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, విద్యుత్ ఎస్ఈ మహేష్, తహశీల్దార్ దిలీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులు

**పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**సిద్దిపేట రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:**




శిక్షణ తరగతుల్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

రానున్న పదోతరగతి పరీక్షల సందర్భంగా జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు మంగళవారం జిల్లాలోగల ప్రభుత్వ బిసి వసతి గృహాల పదోతరగతి విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని బిసి స్టడీసర్కిల్‌లో ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పదో తరగతి పరీక్షలకు ఎలా సంసిద్దం కావాలో విద్యార్థులకు మెలుకువలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులకు అల్ ఇన్, పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.సరోజ, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, డా॥గోపాల సుదర్శన్, చేతి రాత నిపుణులు హజాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, సుధాకర్, చంద్రశేఖర శర్మ, అరుణ్, రవీందర్, నాగరాజు, వేణుమాధవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలోని 499 గ్రామ పంచాయతీలలో వికసిత సంకల్ప యాత్ర పూర్తి

**లీడ్ మేనేజర్ సత్యజీత్‌పాల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

భారత వికసిత సంకల్ప యాత్రలో భాగంగా మంళవారం వరకు జిల్లాలోని 499 గ్రామపంచాయతీలలో పూర్తిచేయడంతోపాటు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పోర్టల్ సంబంధిత డేటాను అప్లోడ్ చేశామని జిల్లా లీడ్ మేనేజర్ సత్యజిత్ తెలిపారు. పోర్టల్ అప్లోడ్ చేయడంలో 1వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఈ పథకంలో 118079 మంది కార్యక్రమంలో పాల్గొని సంకల్పం తీసుకున్నారని తెలిపారు. 46885 మంది అరోగ్య శిబిరానికి, 2597 కొత్త ఉజ్వల రిజిస్ట్రేషన్, 33 అయుష్మాన్ భారత్ కార్డులు, 6063 మంది సురక్ష బీమా, 4689 మంది జీవన జ్యోతి బీమా యోజన బ్యాంకుల ద్వారా నమోదు చేసుకున్నారని తెలిపారు. 184 డ్రోన్ ప్రదర్శన ఇవ్వడం జరిగిందన్నారు. యాత్రలో బ్యాంకులు పిఎం కిసాన్ లబ్దిదారులకు 3865రుణాలు, 3213 కెసిసి రుణాలు రైతులకు మంజూరు చేసినట్లు తెలిపారు. 1779 జన్‌ధన్ ఖాతాలు, 632 అధార్ దిద్దుబాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 24 నుంచి మున్సిపాలిటీలలో వికసిత సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. 24న హుస్నాబాద్. 25న సిద్దిపేట, చేర్యాల, గజ్వేల్, దుబ్బాకలో నిర్వహించడం జరుగుతుందన్నారు. లీడ్‌బ్యాంక్ అర్హులైన లబ్దిదారులందరు అయా మున్సిపాలిటీలలో నిర్వహించే విక్షిత భారత్ సంకల్ప్ యాత్రలో హాజరుకావాలన్నారు.



వికసిత సంకల్ప యాత్ర నిర్వహిస్తున్న లీడ్ మేనేజర్ సత్యజీత్‌పాల్

## 270 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**పుల్కల్, జనవరి 23, ప్రభాతవార్త:** రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ అందించిన వివరాల ప్రకారం... మంగళవారం తెల్లవారుజామున హైద్రాబాద్‌లోని కాటేదన్ నుంచి జేజే 25యు 7752 లారీలో 270 క్వింటాళ్ల రేషన్ బియ్యంను గుజరాత్‌కు తరలిస్తుండగా శివంపేట గ్రామ శివారులో దాబా వద్ద ఆగిఉన్న లారీని అటుగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానంతో లారీని తనిఖీచేయగా అక్రమంగా బియ్యంను తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. లారీ డ్రైవర్ పొంతన లేని సమాదానం ఇవ్వడంతో బియ్యం లోడ్‌తో ఉన్న లారీని పుల్కల్ పోలీసు ఠాణాకు తరలించి లారీ యజమాని, డ్రైవర్ బోసియాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. పట్టుబడిన రేషన్ బియ్యంను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించామన్నారు.



పిడిఎస్ బియ్యం తరలిస్తున్న లారీని పట్టుకున్న అధికారులు

## కట్ట మైసమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త : 129 సూరారం డివిజన్‌లోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, గాజుల రామారం మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి, సూరారం సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ వెంకట్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పుప్పాల భాస్కర్, దేవాలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, రాఘవరెడ్డి, సాయిగౌడ్, గణేష్, లక్ష్మారెడ్డి, మల్లేష్, భాస్కర్, మహిపాల్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీకి ఘన నివాళి



నేతాజీకి నివాళులు అర్పిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

అడ్డగుట్ట, జనవరి 23 ప్రభాతవార్త: సాయుధ పోరాటంలో ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అని మల్కాజ్‌గిరి పార్లమెంట్ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. గౌరిశంకర్ యాదవ్ తెలిపారు. నేతాజీ 127వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న నేతాజీ విగ్రహానికి ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యాక్రమంలో టీడీపీ నేతలు నరహరి, గోపాలపురం ఎస్సై వేణుగోపాల్, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ గంధం, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. **తుకారంగేట్‌లో..** తుకారంగేట్ వద్ద నేతాజీ సుభాష్‌చంద్ర బోస్‌కు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యాక్రమంలో సతీష్, నాగేశ్వర్‌రావు, ఆర్‌డీ నాగేశ్, జయప్రసాద్, అల్లం విజయ్‌కుమార్, సత్యం, సునీల్, మధుసూధన్, అంథోని, రాజ్‌కుమార్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచిన విదార్థినిలకు గోల్డ్ మెడల్



మధురానగర్ శ్రీనిధి పాఠశాల విద్యార్థినిలు కిక్‌బాక్సింగ్‌లో ప్రతిభ కనబరచడంతో అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్

యూసుఫ్‌గూడ, జనవరి 23, ప్రభాతవార్త : చదువుతో పాటు వారు ఎంచుకున్న రంగాలలో తగిన విధంగా ప్రోత్సాహం అందించినపుడే భవిష్యత్తులో రానించగలుగుతారని శ్రీనిధి విద్యాసంస్థల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ అన్నారు. అస్మిత కేలో ఇండియా ఉమెన్ కిక్‌బాక్సింగ్ పోటీల్లో మధురానగర్ శ్రీనిధి పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఇందుకు గాను పాఠశాలలో వారికి ప్రశంస పత్రాలతో పాటు ఘనంగా పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ సన్మానించారు. విద్యార్థులకు ఎప్పటిపుడు విద్యతో పాటు వారిలో ఉన్న ప్రతిభలను గుర్తించి అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు ఎప్పటికపుడు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రాజనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి



చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న హారీష్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని మూసాపేట నందు మంగళవారం బిజెపి సీనియర్ నాయకులు మన్నే యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హారీష్‌రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ హారీష్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యర సమరయోధుడు ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్‌మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రేమకుమార్, కార్పొరేటర్ మహేందర్, డాకయ్య, శేకర్‌గుప్తా, మనోహర్, కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

## 25న మల్టీపుల్ మైలోమా క్యాన్సర్ సర్వైవర్స్ అండ్ సపోర్టర్స్ సమ్మేళనం

**మైలోమా ఫ్రెండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ కన్వీనర్ టి.సుబ్రమ్మాణ్యమణి**

ముషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: మల్టిపుల్ మైలోమా క్యాన్సర్ సర్వైవర్స్ అండ్ సపోర్టర్స్ సమ్మేళనం ఈనెల 25న గచ్చిబౌలీలోని ఏఐజీ హాస్పటల్ నందు నిర్వహిస్తున్నట్లు మైలోమా ఫ్రెండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ కన్వీనర్ టి.సుబ్రహ్మణ్యమణి వెల్లడించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మల్టిపుల్ మైలోమా క్యాన్సర్ తో బాధపడేవారు, ఈ వ్యాధిబారిన పడి కోలుకున్న వారు, వారికి అండగా నిలుస్తున్న కుటుంబసభ్యులకు ధైర్యం కలిగించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మల్టిపుల్ మైలోమా బాధితులు తీసుకోవల్సిన జాగ్రత్తలు, కాలానుగుణంగా వైద్యంలో వస్తున్న మార్పులు ప్రముఖ వైద్య నిపుణులు ఈ సమ్మేళనంలో తెలియచేస్తారని అన్నారు. ఈ సమ్మేళనంలో ట్రస్ట్ ఫౌండర్ మేవాడ దిలీప్ కుమార్, ఏఐజీ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ బాల సాహెబ్, డాక్టర్ వంశీ కృష్ణ, నిమ్స్ హాస్పటల్ నుండి డాక్టర్ సదాశివుడు, డాక్టర్ బాలా స్టాలిన్ చౌదరి, కిమ్స్ నుండి డాక్టర్ నరేందర్ కుమార్ వంటి వైద్య నిపుణులు ఈ సమ్మేళనంలో పాల్గొని, వారి అమూల్యమైన సందేశాలు అందిస్తారని తెలిపారు.

## గాంధీ ఆస్పత్రిని సందర్శించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్



జరుగుతున్న అభివృద్ధి పనులకోసం సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావును అడిగి తెలుసుకుంటున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కమిషనర్ కర్నాన్

సికింద్రాబాద్, జనవరి 23 ప్రభాతవార్తః ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ (ఎన్‌హెచ్‌ఎం), టీఎస్‌ఎం ఎస్ఐడీసీ డైరెక్టర్ కర్నాన్ మంగళవారం సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రి భవనంలోని 8వ అంతస్తులో జరుగుతున్న స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్‌ఫ్లాంట్ సెంటర్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎంసీహెచ్, ఐవీఎఫ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎలక్ట్రికల్ ఆగ్మెంటేషన్ పనులను కూడా పరిశీలించి వివరాల ను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన డ్రైనేజీ, మురుగునీటి కాలువల పనులకు సహకరించాలని గాంధీఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు కోరారు. కమిషనర్ ఈఎండీని కూడా సందర్శించి ట్రామా కేర్ సెంటర్‌ను మెరుపర్చడానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో ఆర్‌ఎంఓలు, టీఎస్‌ఎంఎస్ఐడీసీ ఇంజనీర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

యూసుఫ్‌గూడ, జనవరి 23, ప్రభాతవార్త : విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అల్లాపూర్ ఏయి పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ బుధవారం 11కెవి గాయత్రినగర్ ఫీడర్(33/11కెవి బోరబండ ఎస్ఎస్) ఉదయం 10:30 గంటల నుంచి 12:30 గంటల వరకు గాయత్రినగర్, తులసీ నగర్ ప్రాంతాలు 11కెవి అల్లాపూర్ ఫీడర్(33/11కెవి అయ్యప్ప సొసైటీ ఎస్ఎస్)మధ్యాహ్నం 2:00గంటల నుంచి 4:00గంటలకు వరకు అల్లాపూర్ గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియం హరిహర దేవాలయం ఫ్రెండ్స్ కాలనీ లక్ష్మీనగర్ ప్రాంతాలలో ఫీడర్ల మరమ్మత్తు, చెట్టుకొమ్మలను తొలగించేందుకు విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతున్నది కనుక ప్రజలు గమనించాలని విద్యుత్ శాఖ ఏయి కోరారు.

## వైభవంగా శ్రీరాముని పల్లకీసేవ



శ్రీరాముని పల్లకీ సేవలో పాల్గొన్న జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

హైదరాబాద్,, జనవరి 23, ప్రభాతవార్త: అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లోని మైసమ్మ దేవాలయంలో శ్రీరాముని పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి కాగడాలతో, కాషాయ జెండాలతో, మహిళలు మంగళహారతులతో, బాణాసంచా కాలుస్తూ భక్తులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరసేవకుడు, జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ వందల ఏళ్ల నాటి హిందువుల కల రామ మందిరం అని, అది ఈనాడు మోదీ సంకల్పంతో నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎన్.రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సి.యాదవ్‌రెడ్డి, చైర్మన్ ఏ.రామాగౌడ్, వెల్ఫేర్ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేష్‌గౌడ్, జి.సురేందర్, బి.వినోద్ కుమార్, సీహెచ్ ఇంద్రసేనా యాదవ్, పి.శ్రీహరిచారి, ఎన్.స్వామిగౌడ్, సత్యనారాయణ, శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, అశోక్‌కుమార్, లక్ష్మీకాంత్‌గౌడ్, వై.కార్తీక్, పి.రామస్వామి పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు



కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,సంఘు సేవకులు అమృత కుమార్ జైన్

చార్మినార్,జనవరి 23 ప్రభాతవార్త : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు.పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఎస్ఎస్‌జిఎం హైస్కూల్ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఆశించిన రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.ఎస్ఎస్‌జిఎం హైస్కూల్ కరస్పాండెంట్ దీన్‌దయాల్ అగర్వాల్ మాట్లాడుతూ నేడు విద్యారంగంలో తీవ్ర పోటీ నెలకుందని,విద్యార్థులు నిరంతరం కష్టపడి చదవాలని కోరారు.వారి ్షికోత్సవం సందర్భంగా కుడా స్టేడియంలో మహా యజ్ఞంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి నరేంద్ర కుమార్ గోయల్,సంఘసేవకులు అమృత్ కుమార్ జూన్,లతామా ఫౌండేషన్ అధ్యక్షు రాలు మాధవి లత,వస్త్రాల వ్యాపారి నర్సింగ్ దాస్ అగర్వాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత దయాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.యజ్ఞంలో పాల్గొన్న బ్రాహ్మణులను సన్మానించారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## తప్పిపోయిన బాలుడు.. చేరదీసిన పోలీసులు




చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: 11 సంవత్సరాల వయస్సు గల ఒక బాలుడు చిక్కడపల్లి వీధుల్లో తప్పిపోయి తిరుగుతుండగా స్థానిక పోలీసుస్టేషన్ పెట్రోలింగ్ సిబ్బంది మంగళవారం స్టేషన్‌కు తీసుకువచ్చారు. పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య ఆ బాలుడి పేరు అడిగి తెలుసుకుని అతడిని చేరదీసి అప్యాయంగా పలుకరించి వివరాలు సేకరించారు. తన పేరు వేముల శివరాజ్(11) తను సారంగాపూర్ గ్రామానికి చెందిన సాయిరాజ్ కుమారుడి అని వివరించారు. చిక్కడపల్లి పోలీసుస్టేష న్ పరిధిలోని వివేక్‌నగర్ శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద తప్పిపోయి తిరుగుతున్న సమయంలో పెట్రోలింగ్ సిబ్బంది తీసుకుని రావడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ సీతయ్య వివరించారు. తెలిసిన వారు 8712660160 లేదా 8712661246 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

## రాహుల్‌గాంధీపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కాంగ్రెస్‌నేత వేణుగోపాల్‌స్వామి



ర్యాలీలో పాల్గొన్న వేణుగోపాలస్వామి తదితరులు

హైదరాబాద్, జనవరి 23,ప్రభాతవార్త: ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీపై అస్సోంలో భారత్‌జోడో యాత్ర నిర్వహిస్తున్న సమయంలో చేసిన దాడి హేమమైనదని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత, సిఏ వేణుగోపాల స్వామి అన్నారు. రాహుల్‌గాంధీపై జరిగిన దాడికి ,పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 1లో మంగళవారం నిర్వహించిన శాంతియుత ర్యాలీ, నిరసన కార్యక్రమంలో వేణుగోపాల్ స్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈసందర్భంగా జివికెవన్ అంబేద్కర్ విగ్రహం నుంచి సోమాజిగూడ రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పెద్దఎత్తున కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాతనగరంలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,జనవరి 23 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారనంగా ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు దారుల్‌షిఫా,12 నుంచి 2 గంటలు వరకు పురానీహవేలీ,3 నుంచి 5 గంటలు వరకు జెహరా,3 నుంచి 5 గంటలు వరకు అలీజాకోట్ల ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు విద్యుత్ అదికారులు తెలిపారు.10 నుంచి 12 గంటలు వరకు శారద కాలేజ్,12 నుంచి 2 గంటలు వరకు జంగమ్మెట్,1 నుంచి 3 గంటలు వరకు జంగమ్మెట్ ఏమిసి,3 నుంచి 5 గంటలు వరకు జహనుమా ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలియజేశారు.

## నిరంతర సాధనే కవిత్వానికి పదును

**ప్రముఖ రచయిత కందుకూరి శ్రీరాములు**

నాంపల్లి, జనవరి 23 ప్రభాతవార్త : సామాజిక చైతన్యం కవిత్వానికి చాలా ముఖ్యమని, నిరంతర సాధనతో శిల్పనైపుణ్యాన్ని సముపార్జించుకొని కవిత్వానికి పదును పెట్టుకోవాలని నవ కవులకు ప్రముఖ రచయిత కందుకూరి శ్రీరాములు సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు బొగ్గులకుంటలోని పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రఖ్యాత కవులు, రచయితలు, విమర్శకులు, పరిశోధకులు స్వీయజీవిత, సాహిత్య ప్రస్థానాలను వివరించే ప్రసంగాలపరంపర నేను నారచనలు కార్యక్రమంలో శ్రీరాములు మాట్లాడుతూ తనకు బాల్యంలోనే ఇందూరు భారతి సభ్యుడు బి.రాజేశ్వర్ సాహిత్యాభిరుచిని కలిగించారని, కవిత్వంలో ముందడుగు వేసేవిధంగా డా. నందిని సిధారెడ్డి ప్రోత్సాహం, డా. సినారె తమ పాఠాలతో పరవశింపజేసి సాహిత్యంపై అభినివేశం పెంచారని, మొక్కకు నీరుపోసినట్లు తనలోని కవిత్వాన్ని కె.శివారెడ్డి వికసింపజేశారని సవివరపరిచారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సిద్దిపేట జిల్లా రావురూకలలో 1951లో జన్మించిన కందుకూరి శ్రీరాములు ఆధునిక తెలుగుకవుల్లో అగ్రశ్రేణికి చెందినవారని, పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారని పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

## టైపిస్ట్, స్టెనో ఉద్యోగాల పునరుద్దరణకు కృషి

ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



మాట్లాడుతున్న బల్మూర్ వెంకట్ చిత్రంలో మసూద్ అలీ

తార్నాక, జనవరి 23 ప్రభాతవార్త: సీఎం రేవంత్ రెడ్డి సహాయంతో టైపిస్ట్,స్టెనో ఉద్యోగాల పున రుద్దరణకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ హామినిచ్చారు. తెలంగాణ టైపిస్ట్ నిరుద్యోగుల సంఘం,తెలంగాణ టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ సంయుక్త ఆద్వర్యంలో మంగళవారం లాలాపేట్‌లోని నఫీజ్ గార్డెన్‌లో ఇటీవల ఎమ్మెల్సీగా గెలుపొందిన ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌కు ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆద్వర్యంలో భారీ గజమాలతో బల్మూర్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు అసోసియేషన్ ఆద్వర్యంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైప్, షార్ట్‌హ్యాండ్ ఉద్యోగాలకు ఆటంకంగా మారిన జీఓ నెం.145ను తొలగించి పోస్టులను పునరుద్దరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోషాదికారి పి.శేఖర్, ప్రశాంత్, గిరీష్, శ్రీకాంత్, యస్వంత్, జి.రాములు, ప్రభాకర్‌చారి,నర్సిరెడ్డి, మెహన్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేడియల్ రోడ్డు ప్రారంభోత్సవం



వట్టినాగులపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లే రేడియల్ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి

నార్సింగి, జనవరి 23 ప్రభాతవార్త : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వట్టినాగులపల్లి మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేస్తున్న రేడియల్ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పాల్గొన్నారు. ఏళ్ల తరబడి ఆగిపోయిన ఈ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేడియల్ రోడ్డు పనుల కోసం అధికారులు పాత రోడ్డును తవ్వేసి వదిలేయడంతో వట్టినాగులపల్లి, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి, ఖానాపూర్ ప్రాంతాలకు చెందని ప్రజలు నిత్యం నరకయాతన పడ్డారన్నారు. వర్షాకాలంలో గుంతలు ఎక్కడున్నాయో తెలియక వాటిలో పడి, బురదలో ఇరుక్కొని వాహనాలు స్లిప్ అయ్యి, అనేక మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల పాలయ్యారన్నారు. ఇక చలికాలం, వేసవి కాలంలో ముందు ఒక్క వాహనం వెళ్లినా దుమ్ము లేచి, వెనుక వచ్చే వాహనదారుల కళ్లల్లో పడి కూడా ప్రమాదాలు జరిగాయన్నారు. ప్రజలు, వాహనదారులు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గత సర్కారు హయాంలో మంత్రులు హరీష్‌రావ్, కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. ఇన్నాళ్లకు అధికారులు స్పందించి ఈ రేడియల్ రోడ్డు పనులను ప్రారంభించడం శుభ పరిణామమని, వీలైనంత త్వరగా ఈ రోడ్డు పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరామని రేఖ యాదగిరి తెలిపారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే ప్రయాణీకులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

## నిధులు కేటాయించి అభివృద్ధి పనులు



సుల్తాన్ నగర్‌లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్ గూడ, జనవరి 23, ప్రభాతవార్త : నియోజక వర్గంలోని బస్తీల కాలనీల అభివృద్ధికి అవసరం అయ్యే విధంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జుబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డ సుల్తాన్ నగర్‌లో సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. నియోజకవర్గం ప్రజలు మూడు సార్లు తనకు శాసన సభ్యునిగా అవకాశం కల్పించారని వారికి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకునే భాధ్యత తనపై ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, నాయకులు జావేద్, ఎమ్‌డి మజర్, గంటా మల్లేష్, ఎమ్‌డి రహీమ్, ఫజల్, షౌకత్, రహీమ్, ఎమ్‌డి షరీఫ్, ఖైసర్, ఎమ్‌డి అజీమ్, సయ్యద్ రసూల్, సర్దార్, బాబ్జానీ, యాదగిరి, రామ్‌చందర్, రాము, శ్రీకాంత్ గౌడ్, బాలకృష్ణ, ధారాసింగ్, నర్సింహా, జహంగీర్, రూపేష్, మహిళా అధ్యక్షురాలు కళ్యాణి, ఉష, సక్కుభాయ్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నేరుగా బోర్డుల ద్వారానే వేతనాలు ఇవ్వాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్, నారాయణ

చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో కార్మికులకు నేరుగా బోర్డుల ద్వారానే వేతనాలు అందే విధంగా జరిగే పోరాటాలకు బిఆర్‌ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని మాజీ మంత్రి, ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హామీ ఇచ్చారు. మంగళవారం బిఆర్‌టియు అనుబంధ హెచ్‌ఎండబ్ల్యుఎస్ అండ్ ఎస్‌బి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వి.సంతోష్, రాజారత్నం, ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.మల్లారెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం, సంతోష్, ఆంజనేయులు, వాసు, బాలకృష్ణారెడ్డి, బాలరాజు, యాదగిరి, నరేందర్, వీరస్వామి, బాలాజీ, విజయ్, రమేశ్, విఘ్నేష్ పాల్గొన్నారు.



మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

జీడిమెట్ల, జనవరి 23, ప్రభాతవార్త : సూరారం ఎస్.వి ప్రనీత్‌రెడ్డి బాయ్స్ హాస్టల్లో ఉంటున్న ప్రసన్న (27) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ప్రాథమిక దర్యాప్తులో మృతుడు ఒరిస్సాకు చెందిన వాడని, జీడిమెట్ల పారిశ్రామిక వాడలో దినసరి కూలీగా విధులు నిర్వహిస్తున్నాడు. రూమ్‌లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని, అతని ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని పోలీసుల తెలిపారు. ఈ మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకుని కుంటుంబ సభ్యులకు సమాచారం అందించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన కార్పొరేటర్



ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు మంగళవారం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. దశలవారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లాదరకమైన వాతావరణం కల్పిస్తామన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పూజలు చేసిన ప్రజా ఏక్తా పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త



బేగంబజార్, జనవరి 23 ప్రభాతవార్త: బేగంబజార్ డివిజన్ పరిధిలోని ఫీల్‌ఖానాలోని సీతారామ, లక్ష్మణ, హనమంత్ మందిరంలో ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త,టిడిపి సీనియర్ నాయకులు కెడి దినేష్‌లు పూజలు చేశారు.భక్తులకు తీర్థప్ర సాదాలను అందచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించడం ద్వారా గొప్ప సంస్కృతిని,సంప్రదాయా లను పరిరక్షించి నట్లు తెలిపారు.



ప్రోగ్రాం ఆఫీసర్ అమరేందర్‌రెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

## అమరేందర్‌రెడ్డికి ప్రశంసలు

**కొండపాక, జనవరి 23, ప్రభాతవార్త :** మారథన్‌లో విద్యార్థులు సైతం పాల్గొనేల ప్రోత్సహించాలని సిద్దిపేట జిల్లా డిఐఈఒ సూర్యప్రకాష్ సూచించినట్లు కొండపాక జూనియర్ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. ఆసియా ఖండంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ముంబై టాటా మారథన్‌లో ఈ నెల21న పాల్గొని 42,192కెలో ఫుల్ మారథాన్ మోడల్‌తో పాటు ఇన్‌పర్మేషన్ మోడల్ సాధించినందుకు ఆయనను డిఐఈఒ అభినందించినట్లు వివరించారు. సిద్దిపేట జిల్లా నుండి మొట్ట మొదటి సారిగా మారథాన్‌లో పాల్గొని అధ్యాపకులతో పాటు విద్యార్థులకు కూడా ఆదర్శంగా నిలించినందుకు గర్వించదగిన విషయమన్నారు. సిద్దిపేట జిల్లా పేరును నిలబెట్టినందుకు ఆయనను ప్రసంశించారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపల్ ఇందిర దేవి మాట్లాడుతూ క్రీడాలు శరీరక దృఢత్వాంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా జరిగే మారథాన్‌లో అమరేందర్ రెడ్డి పాల్గొని మా కళాశాలకు మంచి పేరు తెచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనేలా చొరవ చూపాలని సూచించారు. అదే విధంగా సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్ సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, సురేష్‌రెడ్డి, తెలంగాణ గజిటెడ్ లెకర్చర్ ్స అధ్యక్షుడు కనకచంద్రం, గిరి రవి, దరిపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు



సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

**మర్కుక్, జనవరి 23 (ప్రభాతవార్త):** సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను మండలపరిధిలోని గణేష్‌పల్లిలో సర్పంచ్ మంజుల శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా సుభాష్‌చంద్రబోస్ అని, ఆయన ఆశయ సాధన కోసం యువకులు ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మిరాములు గౌడ్, మాధవిరాజిరెడ్డి, ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్‌గుప్త, స్థానిక ఉపసర్పంచ్ మహేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింలు, నాయకులు రామరాజు, భీమ్‌రాజు, వెంకటేష్, స్వామి, మధు పంతులు, గణేష్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**



పాపన్నపేటలో సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, జనవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి సుభాష్ చంద్రబోస్ అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సంగన్న, సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, నాయకులు నిటలాక్షప్ప, రాజేశ్వర్, రాములు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో మల్లికార్జున ఆలయంలో ఘనంగా గంగపటం



గంగపటం ఊరేంపులో పాల్గొన్న వాల్డాస్ రాధామల్లేస్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీకేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి జాతర మహోత్సవాలను ఆలయ నిర్మాణదాత, బిజెపి పార్టీ నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్డాస్ రాధామల్లేష్‌గౌడ్ అ ధ్వర్యంలో మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి,శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవాల్లో బాగంగా గంగపటం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్డాస్ రాదా మల్లేష్‌గౌడ్ తో పాటు ఒగ్గు పూజారులు భక్తులు తదితరులతో గంగకు వెళ్ళుట కార్యక్రమాన్ని ర్యాలీ గా వెళ్ళడం జరిగింది. స్థానిక ఆలయంలో గంగపటం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో,నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు చేసి గంగ పటాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత, బిజెపి పార్టీ నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్డాస్ రాధామల్లేష్‌గౌడ్ తో పాటుఒగ్గు పూజారులు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిని కలుసుకున్న ఎంపిపి గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్సి, రాష్ట్ర రోడ్డు, భవన శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని జహీరాబాద్ ఎంపిపి గిరిధర్‌రెడ్డి మంగళవారం హైద్రాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అభివృద్ధి విషయంపై నాయకులు, మంత్రితో చర్చించనట్లు గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు.



దీపాదాస్ మున్షిని కలుసుకున్న ఎంపిపి గిరిధర్‌రెడ్డి

# గ్రామాభివృద్ధి ప్రణాళిక పనులు వేగవంతం చేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవి**



మాట్లాడుతున్న డిపిఓ దేవకిదేవి

**జగదేవ్‌పూర్, జనవరి 23 (ప్రభాతవార్త):** గ్రామపంచాయతీల్లో జరిగే వివిధ అభివృద్ధి పనులపై 2024-25 సంవత్సరానికి గానూ ప్రణాళికలు వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి దేవకిదేవి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు వివిధ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణలో భాగంగా మంగళ, శుక్రవారాల్లో పొడి చెత్త సేకరించి మిగతా వారాలలో తడి చెత్త సేకరించేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ దీపాలు పగటివేళలో వెలుగకుండా థర్డ్ వైర్ ఏర్పాటుచేయాలని సూచించారు. త్వరలో గ్రామపంచాయతీల సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్నందున ఆయా గ్రామాల్లోని అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించాల్సి ఉంటే తప్పనిసరిగా గ్రామపంచాయతీ సమావేశంలో నమోదు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లోని ప్రజలు నూతనంగా ఇళ్ళను నిర్మించుకుంటే తప్పనిసరిగా గ్రామపంచాయతీ అనుమతి ఉండాలని, నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యదర్శులు ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని అన్నారు. ఈనెల 27లోపు జిపిడిపికి సంబంధించిన ఫీడ్‌బ్యాక్‌ను పూర్తి చేయాలని, అలాగే గ్రామంలోని అన్ని డిపార్ట్‌మెంట్‌లతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధి ప్రణాళిక పూర్తిస్థాయిలో రూపొందించి ఈనెల 31 లోపు అంతర్జాలంలో పొందుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజనల్ పంచాయతీ అధికారిణి వేదవతి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌వర్మ, సూపరింటెండెంట్ ఆంజనేయులు, సిబ్బంది మదార్, యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు హరిప్రసాద్, నాగరాజు, కృష్ణారెడ్డి, మల్లేశం, విక్రమ్, సత్యం, మల్లేశం, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాలకు ముస్తాబైన మరియమ్మ ఆలయం

## నేటి నుంచి మోతిమాత జాతర ఉత్సవాలు

**జహీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయితీలో గిరిజనుల ఆరాధ్యదైవం మరియమ్మ మోతిమాఆత జాతర మహోత్సవాలు ఈ నెల 24వ తారీఖు నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ జంగర్పైలి తండా సర్పంచ్ రామ్‌శెట్టి చవాన్, గౌరవ అధ్యక్షులు కిషన్ పవార్‌లు తెలిపారు. బుధవారం ఉదయం ధ్వరాజోహణ కార్యక్రమంలో జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గురువారం భజన సంకీర్తన కార్యక్రమాలు ఉంటాయన్నారు. జారత ఉత్సవాల్లో రెండవ రోజైన గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. జాతర మహోత్సవాలకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి గిరిజనులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా ఆర్‌డిఓ వెంకారెడ్డి, డిఎస్‌పి రఘులు తగు చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా ఉరుసు ఉత్సవాలు

**చిన్నశంకరంపేట, జనవరి 23,ప్రభాతవార్త:** మండలపరిధి అంబాజీపేటలో హజరత్ సయ్యద్ సాదుల్లా ఉస్సేని బాబ 50వ ఉరుస్ ఉత్సవాలను సోమవారం రాత్రి ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మసీదువద్ద అర్ధరాత్రివరకు ప్రార్ధనలు చేశారు. ఉత్సవాలలో గ్రామస్తులందరూ మత బేదాలు లేకుండా కలిసి జరుపుకుంటారని, ప్రతి ఒక్కరు మసీదు వద్దకు వచ్చి ప్రార్ధనల్లో పాల్గొంటారని ఉరుస్ ఉత్సవకమిటి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రహీం, నవాజ్,షౌకత్‌అలి, భూరానోద్దిన్ పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు




విజేతలకు బహుమతులను అందిస్తున్న కుమార్‌యాదవ్, సురేష్

**పటాన్‌చెరు, జనవరి 23,ప్రభాతవార్త:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి క్రీడా మైదానంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌కు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, జిహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్ ముఖ్య అతిధులుగా పాల్గొని, విజేతలకు బహుమతులు అందించారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

**నర్సాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని పిఎన్ రెడ్డి హైస్కూల్‌లో మంగళవారం పిఎన్‌రెడ్డి హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు నర్సింహ్మారెడ్డి, సోషల్ వర్కర్ వినోద్‌కుమార్ ల అధ్వర్యంలో సుబాష్‌చంద్ర బోస్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఈ స్కూల్ లో సుభాష్‌చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్బంగా నేతాజి సుభాష్‌చంద్ర బోస్ దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో పిఎన్‌రెడ్డి స్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మారెడ్డి , సోషల్ వర్కర్ వినోద్ కుమార్ లతో పాటు విధ్యార్థులు, ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ చంద్రమూర్తి ఊరేగింపు

**యాచారం జనవరి 23,ప్రభాతవార్త :**

యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట గ్రామ గ్రామాన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా భక్తులు ఘనంగా ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఊరేగింపులో మహిళలు మంగళహారతులతో స్వామివారికి కొబ్బరికా య సమర్పించి ఘనంగా హారతి పలికారు. ఊరేగింపులో చిన్న పెద్ద ,మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బిఎన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జోగిరెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, సుల్తాన్ కృష్ణ, వంగూరు సాయి, సామ సంతోష్, బాలరాజు, కొండాపురం లక్ష్మణ్, పంబాల శివాజీ , పంతం సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు : వెంకటేశ్వర గౌడ్

**మాడ్గుల, జనవరి 23, ప్రభాతవార్త:**

నేటి బాలలే రేపటి పౌరులని అందుకే వారిని బాధ్యతగా పెంచా లని ఆమన్‌గల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మంగళవారం మాడ్గుల మండల సుద్దపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్లేట్లు, మైక్ సెట్, అంగన్వాడి విద్యార్థులకు చిన్న కుర్చీలు ఆమన్‌గల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, లయన్ జూలూరి రమేష్, లయన్ శేఖర్ రెడ్డి కలిసి అందజేశారు. దాతలకు అంగన్వాడి కార్యకర్త, పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. లయన్ రాంరెడ్డి, లింగయ్య, చంద్రశేఖర్, బాలకృష్ణ, నర్సింహ్మా, ఎంపిటిపి వెంకటయ్య, ఉపసర్పంచ్ శేఖర్, పంచాయితీ కార్యదర్శి రవికుమార్ రెడ్డి, వార్డుల సభ్యులు సునీత తదితరులున్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**షాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :**

షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో మంటీసోరి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో తదితర క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమ తులు పాఠశాల సీఈవో జార్జ్ థామస్, కరస్పాండెంట్ మహేష్ యాదవ్, రమేష్‌యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నేడు శివంపేటకు మంత్రి దామోదర్ రాజనర్సింహా రాక

**చౌటకూరు, జనవరి 23, ప్రభాతవార్త:** ఈ నెల 24న మండలంలోని శివంపేటలోని జిల్లా పరిషత్ ఉనంత పాఠశాలలో నిర్వహించే ఇమోనియా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నత్తి దశరథ్ సూచించారు.

## గోదావరి అంజిరెడ్డికి జైపాల్‌రెడ్డి శుభాకాంక్షలు

**జహీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** బిజెపి జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన గోదావరి అంజిరెడ్డిని మంగళవారం డిసిసిబి మాజీ చైర్మన్, రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి కందిలోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలబొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై గోదావరి అంజిరెడ్డి, జైపాల్‌రెడ్డిలు చర్చించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడాలి

**-జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల రక్షణకు ఆయాశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. మంగళారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్, పంచాయతీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు రక్షణ బాధ్యత రెవిన్యూ శాఖదే అని గుర్తు చేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి ఓపెన్ ప్లాట్స్‌కు, నిర్మాణాలకు ఇంటి నంబర్లు ఇవ్వకూడదని, గ్రామపంచాయితీలలో ప్రభుత్వ భూముల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని మున్సిపల్ కమీషనర్లకు ఆదేశించారు. గ్రామ కంఠం, నిషేదిత భూములకు రిజిస్ట్రేషన్ చేయరాదన్నారు.

**నీటి వనరులను పరిరక్షించాలి...**

జిల్లాలోని హెచ్ఎండిఏ పరిధిలో గల నీటి వనరులు ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో హెచ్ఎండిఏ, మైన్స్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పిసిబి, రెవిన్యూ, పంచాయతీ, హెచ్ఎండిఏ, ఏరియా మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లతో నీటి వనరుల రక్షణపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. చెరువులు, కుంటలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ తదితరాలతో చెరువు పరిధిని ఫిక్స్ చేసి నోటిపై చేయాలన్నారు. జిల్లాలోని మిగతా ఏరియాల్లో ఉన్న చెరువులు, ఇరిగేషన్ శాఖ ఆధీనంలో ఉండాలని, మున్సిపల్ ఏరియా చుట్టు పక్కల గల నీటి వనరులపై ప్రత్యే దృష్టిని సారించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి హెచ్ఎండిఏ ఈఈ, డీఈలు, నీటి పారుద శాఖ ఎస్ఈ, ఈఈ, ఏడి మైన్స్, డిపిఓ ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్‌లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేతాజీ, వివేకానందల జీవితం యువతకు ఆదర్శం

**-ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ శ్రీధర్‌జీ**

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి23 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ, వివేకానందల జయంతి సందర్భంగా యువజనోత్సవాల పేరుతో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్‌జీ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ దేశ యువత మన దేశం కోసం పని చేయాలన్నారు. వారు ఏ రంగంలోకి వెళ్లిన ఈ దేశం కోసం సేవ చేసే దిశగా ముందుకు నడవాలన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ఉద్యమాలు చేసి ప్రాణాలు వదిలారని, కేవలం కొందరికే పరిమితం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దాన్ని ఈ దేశ యువత తిప్పి కొట్టాలన్నారు. ఈ దేశ యువత ఒకే ఆటకు పరిమితం కాకుండా కబడ్డీ, ఖోఖో లాంటి ఈ దేశ పౌరుశాన్ని చాటే ఆటలు కూడా ఆడాలన్నారు. అన్నిట్లో రాణించాలని వారు యువతకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెంటాగౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, మెదక్ జిల్లా కన్వీనర్ శశికాంత్, మెదక్ విభాగ్ సంఘటన కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా వ్యవస్థ ప్రముఖ్ సాయిలు, మొయిగారి నవీన్ కుమార్, ఏబీవీపీ నాయకులు ఉదయ్, ప్రశాంత్, విజ్ఞాన్, సత్య, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఉచిత వైద్య శిబిరం

**పాపన్నపేట, జనవరి 23, ప్రభాతవార్త:** పాపన్నపేట గ్రామ పంచాయితీ ఆవరణలో మంగళవారం ఎంఎన్‌ఆర ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన 80 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ముందును పంపిణి చేశారని ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు బేతయ్య పేర్కొన్నారు.

# నూతన సిఐకు సన్మానం

**ఇబ్రహీంపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చి భాధ్యతలు స్వీకరించిన సిఐ అంజనేయులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సిఐ తోపాటు ఎస్ఐ మారయ్య, నాగరాజులను సన్మానించారు. ఈ సందర్బంగా సిఐ అంజనేయులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు శాంతి భద్రతల విషయంలో పోలీసులతో సహకరించాలని అన్నారు. కలిసిన వారిలో మహ్మద్ ఇమ్రాన్, కొంకాని విజయ్ కుమార్, పావుడాల నగేష్, సల్మాన్, నరేష్, అయాన్ తదితరులున్నారు.

## విద్యార్థులకు రంగోలి, వ్యాసరచన పోటీలు

**మహేశ్వరం, జనవరి 23 ప్రభాతవార్త :**

జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని మహేశ్వరం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రంగోలి, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. రంగోలి పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులకు మొదటి బహుమతి వర్ష గ్రూప్(9వ తరగతి),తృతీయ స్థానం కావ్య గ్రూపు(7వ తరగతి), ప్రత్యేక బహుమతి అక్ష(8వ తరగతి), ద్వితీయ స్థానం పి.మహే శ్వరి(జడ్పిహెచ్ఎస్ తుక్కుగూడ) గెలుపొందడం జరిగింది. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి ఎ.అఖిల్(జడ్పిహెచ్ఎస్ మహేశ్వరం) ద్వితీయ స్థానం అక్షరలక్ష్మి(9వ తరగతి మోడల్ స్కూల్),తృతీయ స్థానం సిహెచ్.చి న్నారి(జడ్పిహెచ్ఎస్ బాలికలు మహేశ్వరం), ప్రత్యేక బహుమతి ఎ.సౌమ్య గెలుపొందారు. అనంతరం విద్యార్థులకు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను మండల తహసీల్దార్ మహమూద్ అలీ, మండల విద్యాధికారి కృష్ణయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్, జడ్పిహెచ్ఎస్ ప్రధానో పాధ్యాయురాలు శంకరయ్య, ఉపాధ్యాయులు సందర్శించి విద్యార్థులను అభినందించారు.




నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీ సభ్యులతో దొంత నరేందర్

## ఉద్యోగులు క్రియాశీలక పాత్ర పోషించాలి

**టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్**

**నర్సాపూర్,జనవరి 23, ప్రభాతవార్త:** ఉద్యోగులు విదినిర్వహణతో పాటు టిఎన్జీవో సంఘ కార్య కలాపాలలో క్రియా శీలక పాత్ర పోషించాలని టిఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళ వారం నర్సాపూర్ పట్టణంలోని టిఎన్జీవో భవన్ లో నర్సాపూర్ యూనిట్ అధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టె ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందిస్తూనే సంఘ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్తు ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం శ్రమిస్తు సమస్యల పరిష్కారం దిశగా పయనించాలన్నారు.ఏ ఒక్క ఉద్యోగి అధైర్య పడవల్సిన అవసరం లేదని సమస్యలన్ని టిఎన్జీవో సంఘమే సాధించి పెడుతుందని వెల్లడించారు.నూతన పెన్షన్ విదానం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ విదానం, ఆదాయ పన్ను పరిమితి పెంపు తదితర సమస్యలపై సంఘటితంగా పోరాడి సాధించుకునే బాధ్యత మనపై ఉందన్నారు. అనంతరంజిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.ఈ మేరకు కార్యదర్శి రాకేష్, సహాధ్యక్షులు బాసిత్ అలీ, కోశాధికారి వెంకటరెడ్డి, వైస్ ప్రసిడెంట్లు స్వామి, జగజీవన్,హాజి అలీ, శ్రీనివాస్, సరళాకుమారి, జాయింట్ సెక్రటరీలు సుభాస్, విజయలక్ష్మి, శోభ, జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరి చెన్నయ్య, పబ్లిసిటి సెక్రటరి సంగమేశ్వర్ స్పోర్ట్స్ సెక్రటరి రాజశేఖర్‌గౌడ్, ఈసి మెంబర్స్ దుర్గా ప్రసాద్,లలితబాయి,హపిజ, శశికళ, ఊహ పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు

**మాధవానంద సరస్వతి స్వామి**

**నర్సాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:** దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలని అదేవిదంగా మానసిక ప్రశాంతత చేకురుతుందని శ్రీ రంగంపేట ఆశ్రమ ఫీఠాధిపతి శ్రీమాదవానంద సరస్వతిస్వామి ఉద్బోదించారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన శ్రీజలహనుమాన్ ఆలయంలో శ్రీ జలాంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జలహనుమాన్ ఆలయ ప్రాంగణంలో ప్రతిసష్టించిన శ్రీ జలాంజనేయస్వామి విగ్రహాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్బంగా శ్రీ మాధనందా సరస్వతి మాట్లాడుతూ గ్రామాల్లోను ఇటువంటి విగ్రహాలను ఏర్పాటు చేయడం అబినందనీయమని అన్నారు. అంతేగాక ఈ ప్రశాంత మైన వాతావరణంలో ఈ జలాంజనేయస్వామి కోలువవ్వడం శుభపరిణామం అన్నారు. దేవాలయాలు ఉండగానే సరిపోదు నిత్య దూప దీపనైవేధ్యాలు సమర్పించాలని, ప్రతిఒక్కరు దేలయాలను సందర్శించుకొని భగవంతుడని ఆరాధించాలని దీంతో భక్తి బావన పెరుగుతుందన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరుఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలోపూజారులు హరిప్రసాద్‌శర్మ, రాధకృష్ణా శర్మ, శివ పంతులు,భారత్ కుమార్ శర్మ తో పాటు గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్,ఆలయ కమిటీ చైర్మన్ బాలరాజ్, వైస్ చైర్మన్‌పత్రాల ప్రభుగౌడ్, యాదాగౌడ్, బిక్షపతి గౌడ్, శ్రీశైలం, కిషన్ ,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో పరాక్రమ్ దివస్

**సంగారెడ్డి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త:** పట్టణంలోని తారా కళాశాల (ఎ)లో ఎన్ఎస్ఎస్ యూటిన్, ఎన్‌సిసి, సామాజికశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయతోత్సవాన్ని పురస్కరించుకుని పరాక్రమ దివస్‌ను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్ తెలిపారు. కళాశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆజాద్‌హింద్ ఫౌజ్‌ను స్థాపించి బ్రిటీస్ వారి గుండెల్లో రైళ్లు పెరుగెత్తేలా చేసిన ధీరుడని కొనియాడారు. నేటి యువత నేతాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యం ప్రవీణ, డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీవ్వర్, డాక్టర్ అభిజిత్, డాక్టర్ పద్మజ, డాక్టర్ సిద్దులు, శివదీప్తి,ఎన్‌సిసి అధికారి మనోజ్ కుమార్, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడేట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గౌడ్‌ల పంపిణీ

**సదాశివపేట, జనవరి 23, ప్రభాతవార్త:** ఎఐఎంఐఎం పార్టీ తరఫున ఉర్దూమీడియం 10వ తరగతిలో విద్యను ఆందుకుంటున్న విద్యార్థులకు మంగళవారం ఆల్‌ఇన్‌వన్ గైడ్‌లను పంపిణి చేశారు. ఎఐఎంఐఎం జాతీయ అధ్యక్షులు, ఎంపి అసదుద్దీన్ సూచనల మేరకు ప్రతి సంవత్సరం విద్యార్థులకు గైడ్‌లు అందచేస్తున్నామని పట్టణ అధ్యక్షులు గౌస్‌పాష పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియోద్దిన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, మత పెద్దలు, జహీరాబాద్ అధ్యక్షులు అత్తర్, నాజిముద్దీన్, రియాజోద్దిన్, వాజిద్, ఖుద్దుస్, హుస్సేన్, రూమి, నసీరుద్దీన్, ఆన్వక్ పటేల్, యాకూబ్, అఫ్రోజ్, సలావోద్దిన్, మోయిస్, హుస్సేన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాచారంలో విద్యార్థులకు బెల్టుల పంపిణీ

**పాపన్నపేట, జనవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని బాచారం యుపిఎస్‌లో విద్యను ఆందుకుంటున్న విద్యార్థులకు బెల్టులను అందచేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచాయితీ సహకారంతో 91 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ వెంకట రాములు బెల్టులను అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు కె తోటప్ప, డి మమత, ఉప సర్పంచ్ రామ్ గుప్త, మాజీ ఎంపిపి పవిత్ర దుర్గయ్య, గ్రామస్థులు గణేష్, రాజు,రమేష్, లక్ష్మనారాయణ, మల్కయ్య, శ్యాం, కిష్టయ్య, కృష్ణ, నారాయణ, మోహన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న కార్పొరేటర్

**పాపన్నపేట, జనవరి 23, ప్రభాతవార్త:**

ఏడుపాయల వనదుర్గ భవాని మాతను మంగళవారం చింతలన మాజీ కార్పోరేటర్ వివి సాగర్‌రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ కార్పోరేటర్‌ను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా వివి సాగర్‌రావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వివి సాగర్‌రావుకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతరావు, న్యాయమూర్తి కామరెడ్డి వేణు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**చిన్నశంకరంపేట,జనవరి 23,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామ శివారులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణ కథనం ప్రకారం... వెల్దుర్తి మండలం రామాయపల్లి గ్రామానికి చెందిన కుర్మ మల్లేశం (45) ఉదయం తన ద్విచక్ర వాహనంపై చెగుంట మండలం కర్ణంపల్లిలోని తన బంధువుల ఇంటికి వెళ్లాడు. సాయంత్రం తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా రుద్రారం గ్రామ శివారులో మెదక్-చెగుంట ప్రధాన రహదారిపై మెదక్ నుండి చెగుంట వైపుకు వెళ్తున్న కోళ్లను తరలిస్తున్న డీసీఎం ఎదురుగా వచ్చి మల్లేశం ప్రయాణిస్తున్న టీవిఎస్ ఎక్సెల్‌ను బలంగా ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు. మృతునికి భార్య బాలవ్వ,ఒక కూతురు,ఒక కుమారుడు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కలివేములలో బాలుడి అదృశ్యం

**కంది, జనవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని కలివేములు గ్రామానికి చెందిన ప్యాట గణేశ్(13) అదృశ్యమైనట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు. అదృశ్యమైన విద్యార్థి కనిపిస్తే రూరల్ పోలిస్‌స్టేషన్ 8722656719/ఇంద్రకరణ్ పోలీసు ఠాణ 8712656747/8712539105 లకు సమాచారం అందించాలన్నారు.

# దౌల్తాబాద్ ఘటనలో బాధ్యులైన ఇద్దరు అరెస్ట్ : సిఐ

**హత్నూర జనవరి 23: ప్రభాతవార్త:**
హత్నూర మండలం దౌల్తాబాద్‌లో సోమవారం జరిగిన సంఘటనకు సంబందించి ఇద్దరిపై కెసు నమోదు చేసి, అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు జిన్నారం వేణుకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అయోద్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్టను పురస్కరించుకొని దౌల్తాబాద్ గ్రామంలో సోమవారం సాయంత్రం బాలరాముని పల్లకిసేవ ఊరేగింపు కార్యాక్రమాన్నిస్తానిక రామాలయం నుండి ప్రారంభించి కొద్దిదూరం వెళ్లగానే పల్లకిసేవపై పాతరక్ష (షూజ్) విసిరేసిన ఇద్దరిని మంగళవారం అరెస్టుచేసి రిమాండ్ తరలించినట్లు సి.ఐ.తెలిపారు.గ్రామంలో పోలీసుల పికెట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు బంద్..

దౌల్తాబాద్‌లో సోమవారం జరిగిన సంఘటనకు సంబందించి దౌల్తాబాద్‌లోని వ్యాపారం సంస్థలను స్వచ్ఛందంగా మూసి ఉంచారు. చిన్నపాటి టీకొట్లు కూడ తీయలేదు.సోమవారం పల్లకిసేవపై బూటు విసరడంతో రామభక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అందోళన చేపట్టిన విషయం తెలిసింది. వందలాదిగా తరలివచ్చిన భక్తులు అందోళన చేపట్టారు. రామభక్తుల అందోళర విరమింపచేయడానికి, పరిస్థితులను ఆదుపుచేయడానికి జిన్నారం సి.ఐ.వేణుకుమార్‌తో పాటు జిన్నారం,హత్నూర,గుమ్మడిదల ఎస్‌ఐలు వారి సిబ్బంది,ఆదనపు ఫోర్స్‌తో గ్రామానికి చేరుకున్నారు. పరిస్థితులు ఆదపుతప్పకుండా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ దౌల్తాబాద్ గ్రామానికి చేరుకొని పోలీసు అధికారులకు,సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు,అందోళన చేస్తున్న వారితో మాట్లాడి అందోళన చేస్తున్న రామభక్తులకు నచ్చచెప్పారు. అనంతరం పల్లకిసేవ ఊరేగింపు యదావిధిగా సాగింది.

## ఆకట్టుకున్న పోలీసుల సమయస్ఫూర్తి..

హత్నూర మండలం దౌల్తాబాద్‌లో సోమవారం జరిగిన అందోళన కార్యక్రమంలో పోలీసులు చూపిన సమయస్ఫూర్తి స్థానికంగా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.వందలాది మంది రామభక్తులు అందోళన చేస్తూన్నప్పటికి వారిని నచ్చచెప్పి అందోళనలు మరింత పెద్దవిగా కాకుండా చేయడంతో పాటు,ఏలాంటి కోపతపాలకు తావు లేకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించిన తీరుతో పెద్ద గోడవ, చిన్న సమయసూర్తితో ముగిసింది. సకాలంలో సంఘటన స్థలానికి చేరుకోవడంతో జటిల సమస్యను పెద్దదిగా కాకుండా చేసి, ప్రాణ, ఆస్తినష్టం నివారణలో కీలక పాత్ర పోషించారని స్థానికంగా చర్చించుకుటున్నారు. మంగళవారం దౌల్తాబాద్ గ్రామాన్ని సందర్శించిన పటాన్‌చెరువు డీఎస్పీ పురుషోత్తంరెడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్‌లను, స్థానిక పరిస్థితులను పర్యవేక్షించారు.


సుభాష్‌చంద్రబోస్ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## మహానేత నేత సుభాష్‌చంద్రబోస్

**బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్**

**హుస్నాబాద్, జనవరి 23,ప్రభాతవార్త :** భారతదేశాన్ని హస్తగదం చేసుకుని పాలించిన ఆంగ్లేయులకు వెన్నులో వణుకుపట్టించిన మహానాయకులు సుభాష్‌చంద్రబోస్ అని స్వాతంత్ర్యంకోసం గాంధీ పోరాటం కుడి భజమైతే సుభాష్‌చంద్రబోస్ ఎడమభుజంలా ఉన్నాడని ఈ పోరాటంలో దేశం కోసం ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసిన మహాధీరుడని బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ కీర్తించారు. ఈ మహానేత జయంతి రోజున కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాల్సి ఉన్నా ప్రకటించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. బోస్‌ను అన్ని పార్టీలు రాజకీయ కోణంలోనే చూసాయని చెబుతూ భారత కరెన్సీపైనా కనీసం ఆయన ఫొటోను ముద్రించలేదని మండిపడ్డారు. పార్టీన్ని చిత్తశుద్దితో ఉంటూ ఐకమత్యంగా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో దేశంలోని ఒక్క రాష్ట్రానికైనా బోస్ పేరును పెట్టాలని ఆయన సూచిస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిఎస్పీ నియోజవర్గ ఇంచార్జి ఎనగందుల శంకర్, రైతు సంఘం నాయ కులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, కవ్వ రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కన్నోజు చొక్కాచారి, నాయకులు పోలోజు రవీందర్, కనకం వెంకట్, శరత్ పాల్గొన్నారు.

## అక్కన్నపేటలోనే మండల వనరుల కేంద్రం..


సమావేశమైన మండల విద్యాధికారి మొగుళ్ల నర్సింహారెడ్డి

**అక్కన్నపేట, జనవరి 23, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకూ ఉపయోగపడేలా ఇక నుండి అక్కన్నపేటలోనే మండల వనరుల కేంద్రం ఏర్పాటుచేసినట్లు మండల విద్యాధికారి మొగుళ్ల నర్సింహారెడ్డి తెలిపారు.అక్కన్నపేట మండలం ఆవిర్భవించిన అనంతరం సొంత భవనం ఏర్పాటుచేసి రెండేళ్ల పూర్తయినా ఇంతవరకు సిబ్బందిని నియమించయక పోవడంతో పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.దీంతో ఒకడుగు ముందుకు వేసిన మండల విద్యాధికారి సొంత ఖర్చులతో కార్యాలయాన్ని ప్రారంభించి సిబ్బందిని నియమించుకున్నారు. సిబ్బందిగా తనతోపాటు ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కనకయ్య, రంగానాయక్‌లను నియమించుకున్నారు,

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం


హుస్నాబాద్ పట్టణంలో సమావేశమైన బిజెపి నాయకులు

**హుస్నాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పార్లమెంట్ స్థానంలో అత్యధిక మెజారిటీతో బిజెపి విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసుదేవరెడ్డి, గుజ్జ సత్యనారాయణరావు జోస్యం చెప్పారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అధ్యక్షతన నిర్వహించగా వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి కౌన్సిల్‌మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, అసెంబ్లీ కోకన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, దొడ్డిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

**జోగిపేట, జనవరి 23, ప్రభాతవార్త:**


జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కాయకల్ప అధికారులు

జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కాయకల్ప అధికారుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిని పూర్తిగా పరిశీలించారు. ఆసుపత్రి లోపల, వెలుపల పారిశుధ్యాన్ని వారు పరిశీలించారు.అనంతరం రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న సేవలు, చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం రెండు విడత లుగా తనిఖీలు చేయటం జరుగుతుందని, ఒకసారి పరిశుభ్రత, సేవలపై మరోసారి ఎక్స్ టర్నల్‌గా బృందాలు తనిఖీ చేస్తాయని వారు తెలపారు. తనిఖీ ల్లో ఎక్కువమార్కులు వచ్చిన ఆసుపత్రులకు ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు.

## కిక్ బాక్సింగ్ క్రీడాకారిణికి సన్మానం

**రామచంద్రాపురం, జనవరి 23, ప్రభాతవార్త:**
ఈ నెల 21, 22వ తారీఖులలో హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్ లీగ్‌లో క్రియేటివ్ వెపన్ (కత్తి సాము)లో బంగారు పథకం సాధించిన క్రీడాకారిణి లంబు చేతన శ్రీవల్లిని భారతీ నగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోఇన మ్యాక్ సొసైటీ కాలనీకి చెందిన లంబు చేతన శ్రీవల్లి కత్తి ఆములో బంగారు పథకం సాధించి కాలనీ పేరు ప్రతిష్టతలను తీసుకురావడం అభినందనీయమని కార్పొరేటర్ కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, యాదగిరి, లావణ్య పాల్గొన్నారు.


క్రీడాకారిణిని అభినందిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

## సైన్స్ ఫెయిర్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**సిర్గాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:** టిటిడబ్లుఆర్‌ఈఐఎస్ కల్చేర్ పాఠశాలలో మంగళవారం జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్య సైంటిఫిక్ రంగోలి, సైన్స్ ఫేయిర్ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ముగ్గుల రూపంలో తాము నేర్చుకుంటున్న సైన్స్, గణితం అంశాలను ప్రదర్శించారు. ముగ్గులరూపంలో ప్రదర్శించడం మూలంగా వాటిని కలకాలం గుర్తించుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెరుగుతుందని, ఒత్తిడి లేకుండా రివిజన్ చేసుకునేందుకు అప్రయత్నంగానే జరిగిపోతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శామలదేవి పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వాహణతో విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానం పెరుగుతుందని జన్య ఫౌండేషన్ బాధ్యుల వివరించారు. కార్యక్రమం నిర్వహణ పట్ల ప్రధానోపాధ్యాయులు ఫౌండేషన్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యనరకమంలో బోధనా సిబ్బంది, జన్య ఫౌండేషన్ సభ్యులు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మురుగుకాల్వ నిర్మాణానికి జడ్పీటిసి పూజలు


మురుగుకాల్వల నిర్మాణానికి భూమి పూజచేస్తున్న జడ్పీటిసి స్వప్నభాస్కర్

**న్యాల్‌కల్, జనవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బిసి కాలనీలో మురుగు కాల్వల నిర్మాణానికి మంగళవారం జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు.5 లక్షల జిల్లాపరిషత్ నిధులతో నిర్వహించే పనులకు శ్రీకారం చుట్టి పనులను జడ్పీటిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మఠం శివశంకరయ్యాస్వామి, ఉప సర్పంచ్ అబ్దుల్ ఖాదర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సున్నపు సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి సభ్యులు నాగయ్య, మాజీ సర్పంచ్ ఖాలక్‌మియా, వార్డు సభ్యులు బస్వరాజ్, గొల్ల నర్సింలు,మండల మైనార్టీ నాయకులు మక్సూద్, ఈసాం పటేల్, నాయకులు ప్రభు, శ్రీనివాస్, ప్రవీణ్, విఠల్‌రెడ్డి, నీలకంతరావు పాటిల్, శ్రీశైలం, గొల్ల రాములు, నర్సోజి, కిష్టన్న, ధన్యప్ప, మల్లేష్, కుద్దుస్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపత్‌ను యువకులు సద్వినియోగం చేసుకోవాలి



అగ్నిపత్‌పై అవగాహన కల్పిస్తున్న రాజేష్

**సిద్దిపేట రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రతిభ డిగ్రీ, పీజీ కళాశాలలో బోయినిపల్లి ఎయిర్ ఫోర్స్ అకాడమిక్ చెందిన అఫీసర్స్ అగ్నిపత్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాయిసేన అధికారి రాజేష్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రస్తుతం యువకులకు అత్యంత అరుదైన అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. అవకాశంలో భాగంగా అగ్నిపత్ ప్రవేశపెట్టం జరిగిందన్నారు. రాతపరీక్ష, దేహదారఢ్య పరీక్షల ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. మొదటి నాలుగు యేండ్లకే పరిమితమైనప్పటికీ అందులో మంచి నైపుణ్యం కలిగిన వారిని నేరుగా సైన్యంలోకి తీసుకుంటారని తెలిపారు. నాలుగు సంవత్సరాల అనంతరం సుమారుగా 11.30 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉత్తర భారత దేశంలో చాలా మంది సైన్యంలో చేరడానికి అసక్తి చూపిస్తుంటారని దక్షిణ భారతదేశంలో ఇప్పుడిప్పుడే అవగాహన కలుగుతుందన్నారు. యువకులకు ఇది మంచి సదవకాశామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి నాగేందర్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ చీఫ్ అనంద్‌గోస్వామి, కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

## అయోధ్యలో రామోత్సవం మహా అద్భుతం

**-భక్తిభావంతో మహేష్‌గుప్త**

**శివ్వంపేట, జనవరి23 ప్రభాతవార్త**
దేశం మొత్తంలోని ప్రజలంతా చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో శ్రీరాముడిని ప్రస్తుతం ప్రతిష్టించడం గొప్ప పరిణామమని ప్రముఖ వ్యాపారవేత్త, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త తన భక్తి భావంతో మంగళవారం మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. జగమంతా రామమయంతో ఈ పరిణామం జరగడం ప్రతి ఒక్కరికీ శుభ పరిణామమని అన్నారు. అయోధ్యలో నెలకొల్పిన బాల రాముడు ప్రస్తుత తరుణంలో అందరికీ దర్శనం కలగడం ప్రతి ఒక్కరూ అదృష్టంగా భావిస్తున్నారని ఆయన అన్నారు. జగమంతా రామోత్సవం దేశ స్థాయిలో జరుపుకోవడం అదృష్టమన్నారు. అయోధ్యలో రామోత్సవం జరుగుతున్న సందర్భంగా తమ ప్రాంతంలో కూడా స్థానిక కోదండ రామస్వామికి మహిళలంతా మంగళ హారతులతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న విషయాన్ని మహేష్‌గుప్త గుర్తు చేశారు. తమ మండలంలోని దేవాలయాల అభివృద్ధికి భక్తిభావంతో తాను కూడా పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా గొప్ప భక్తి తాత్పరుదని మహేష్‌గుప్త కొనియాడారు. తాను దేవుళ్లకు అందిస్తున్న సంకల్పమే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు.


జర్నలిస్టు డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారనికి కృషి

**- మంత్రి దామోదర్ రాజనర్సింహా**

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 23, ప్రభాతవార్త :** జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి సల్పుతానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పేర్కొన్నారు. మంగళవారం వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రూపొందించిన 2024 నూతన సంవత్సరం డైరీని మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డిలోని తన స్వగృహంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతికి నూతన సంవత్సరం డైరీని జర్నలిస్టులు అందచేశారు. ప్రజా ప్రయోజనాలకు జర్నలిస్టులు సూచనలు,సలహాలు ఇస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం సాయినాథ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి నాగభూషణం, అసోసియేషన్ సభ్యులు ఎర్ర వీరేందర్‌గౌడ్, సునీల్, పుండరీకం, రాజేష్, ఆంజనేయులు, నర్సింలు, బక్కప్ప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్షించిన ఎంపిడిఓ


మాట్లాడుతున్న ఎంపిడిఓ సుజాత

**సిర్గాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి కొరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపిపి అధ్యక్షులు మైపాల్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలని సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుజాత మాట్లాడుతూ అయా శాఖల ద్వార అభివృద్ధి పనులు నిర్వహించేందుకు వార్షిక ప్రణాళిక అవసరమన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షించామన్నారు. 15వ ఆర్థిక సంఘంపై గ్రామ సభలు నిర్వహించి నివేదికలు ఆన్‌లైన్ చేస్తామన్నారు.

## సుభాష్ చంద్ర బోస్‌కు ఘన నివాళులు


సుభాష్ ంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంగళవారం ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రశాంత్‌నగర్‌లో సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, బడికొల్ రాకేష్ యాదవ్, మొగిలి రాకేష్, పిల్లి మహేష్, చెకిల్ల తరుణగౌడ్, సంపత్, సంతోష్, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాక్సినేషన్

**జహీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** మొగుడంపల్లి మండలం అసద్‌గంజ్ పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు మంగళవారం గోపన్‌పల్లి సబ్ సెంటర్ వైద్య సిబ్బంది టిడి వ్యాక్సినేషన్ అందించారు. ధనుర్వాతం నిరోదించేందుకు ఈటిడిపి వ్యాక్సినేసన్ వేశామన్నారు. 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల లోపు వారికి వ్యాక్సినేషన్ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు బి హేమమాలిని, అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు మదుసూదన్, చంద్రశేఖర్, జగదీష్, విజయ్, ఆశ వర్కర్‌లు సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

## పంటల మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** వచ్చే పార్లమెంటు సమావేశాలలో పంటల మద్దతు ధర(ఎంఎస్‌పి) చట్ట బద్దతను కల్పించాలని ఫెడరేషన్ అఫ్ ఫార్మర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడీల బైరవరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య సమావేశంలో అయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. వడ్డీ లేని పంట రుణాలను రైతులకు అందించాలన్నారు. రైతుల పండించే ఏ పంటకైనా గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఎంఎస్ స్వామినాథన్ సిపార్సులను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో రాంచందర్‌రావు, పులి రంగారెడ్డి, రాజేంద్రప్రసాద్, మహేందర్, జయరాంరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఎల్లారెడ్డి, మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

## గిరిజన బాలుర పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు

**కౌడిపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:** గిరిజన బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర గిరిజన జన సమితి అధ్యక్షులు వినోద్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన గురుకుల కళశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అంతేగాక వంట గదిలో వ్యర్థ పదార్థాలను పడేస్తున్నారని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులు అపరిశుభ్రంగా ఉండటంతో అనారోగ్యం పాలవుతున్నట్లు విద్యార్థులు వాపోయారు. ఈ విషయమైన ప్రిన్సిపాల్ సునీత దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నాతాధికారులు గురుకుల కళశాలను తనిఖీచేసి వంటచేసే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ, మరుగుదొడ్లు, స్నానపు గదులను శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు .కార్యక్రమంలో శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## నేషనల్ ఐకాన్ సుభాస్ చంద్రబోస్


సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నేతలు

**చిన్నశంకరంపేట, జనవరి 23,ప్రభాతవార్త:** స్వతంత్ర భారతవని సాధన దిశగా వేసిన సాహసోపేత అడుగులు చంద్రబోస్‌ను నేషనల్ ఐకాన్‌గా నిలిపాయని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. మంగళవారం సుభాష్‌చంద్రబోస్ జయంతీ వేడుకలను పురస్కరించుకొని చిన్నశంకరంపేటలో యువజన సంఘం నాయకులతో కలిసి ఆయన చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం శ్రీ సాయి విద్యాలయం పాఠశాల విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వేశాదారణ దరించి పట్టణ పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపద్యాయుడు మల్లిఖార్జున్, ఈవో సంతోష్, వెంకన్న యువజన సంఘం నాయకులు రాజు, బాలక్రిష్ణ, శంకర్‌లు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాలి


తహసీల్దార్ మన్నన్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**చిన్నశంకరంపేట, జనవరి 23,ప్రభాతవార్త:** గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కణ గద్దె వద్ద అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం చిన్నశంకరంపేటలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మన్నన్‌కు,ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో గిరిధర్‌రెడ్డిలకు వినతి పత్రం అందించారు. రాజ్యాంగ నిర్మాత భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి అయిన అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షుడు స్వామి, రాష్ట్ర నాయకులు మురళి, విజయ్ పాల్గొన్నారు.

## పశువుల సంరక్షణకు పూర్తి సహకారం అందిస్తాం

**-శివ్వంపేట పశు వైద్యాధికారి సంధ్యారాణి**

**శివ్వంపేట, జనవరి23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గల పశువుల సంరక్షణార్థం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి సహకారం అందించడానికి విధులు నిర్వహిస్తామని స్థానిక పశు వైద్యాధికారి జె. సంధ్యారాణి అన్నారు. మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామంలో గోపాలమిత్ర ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం డాక్టర్ సంధ్యారాణి పశువుల యజమానులతో మాట్లాడారు. పశువులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పశువులకు గర్భధారణ పరీక్షలు చేయడంతో పాటు 26 పశువులకు గర్భధారణ ఇంజక్షన్లు, నాలుగు దూడలకు నట్టల నివారణ మందులు అందజేయడం జరిగిందన్నారు. దాంతో పాటు 18 జనరల్ కేసులు, 14 పశువులకు చికిత్సలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సత్యనారాయణ, సర్పంచి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో రైతు మృతి

**పాపన్నపేట, జనవరి 23, ప్రభాతవారత:** మూర్చవ్యాధితో వ్యవసాయ పొలంలోనే పడి రైతులు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని గాజులగూడెంలో జరిగింది. ఎఎస్‌ఐ సంగన్న కథనం ప్రకారం... గాజులగూడెం గ్రామానికి చెందిన నాయికోటి లక్ష్మయ్య (37) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని సాకుతున్నాడన్నారు. మంగళవారం పొలానికి వెళ్లి పనులు చేసుకుంటున్న తరుణంలో మూర్చ వచ్చి నీలి కాల్వలో పడి ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసలు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్‌ఐ సంగన్న వివరించారు.

## పైపులను ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**కంది, జనవరి 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్తి అయిన నీటిని సరఫరా చేసే పివిసి పైపులను ధ్వంసం మండలంలోని ఎద్దుమైలారం గ్రామానికి చెందిన దేవునూరి జయకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఇంద్రకరణ్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... 22న సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ఎద్దుమైలారం గ్రామానికి తాగునీరు సరఫరాచేసే పివిసి పైపులను ధ్వంసం చేశాడన్నారు. పంచాయతీ కార్యదర్శి పద్మదాసుల శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై వివరించారు.

## బొలేరో వాహనం బోల్తా... వ్యక్తికి గాయాలు

**అల్లాదుర్గం, జనవరి 23, ప్రభాతవార్త:** నారాయఖేడ్ నుంచి అల్లాదుర్గం వస్తున్న బొలేరో వాహనం అదుపుతప్పి బోల్తాపడిన సంటనలో ఓ వ్యక్తి గాయాలకు గురైన సంఘటన మంగళవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... 161వ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జాము హైదరాబాద్ నుంచి స్టీల్‌లోడ్‌తో నారాయణఖేడ్‌కు వెళ్లి కొంతస్టీల్‌ను అన్‌లోడ్ చేసి అల్లాదుర్గంలో అన్‌లోడ్ చేసేందుకు వస్తున్న క్రమంలో రాంపూర్ గ్రామ శివారులో బొలేరోవాహనం అదుపు తప్పి బోల్తా పడిందన్నారు. బొలేరో వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


బోల్తాపడిన బొలేరో వాహనం